---

భలే భలే అందాలూ సృష్టించావు ఇలా మురిపించావు..

అదే ఆనందం అదే అనుబంధం ప్రభో మాకేల ఈయవు.. భలే భలే అందాలూ సృష్టించావు..........

మాటలు రాని మృగాలు సైతం మంచిగా కలసి జీవించేను...

మాటలు నేర్చిన మానవ జాతి మారణ హోమం సాగించేను...

మనిషే పెరిగి, మనసే తరిగి, మనిషే పెరిగి మనసే తరిగి మమతే మరచాడు మానవుడు నీవేళ మార్చవు...

భలే భలే అందాలూ సృష్టించావు ఇలా మురిపించావు..

అదే ఆనందం అదే అనుబంధం ప్రభో మాకేల ఈయవు.. భలే భలే అందాలూ సృష్టించావు..........

ఆ...అ.... అ... చల్లగా సాగే సెలయేటి వోలే.. మనసే నిర్మలమై వికసించాలి...

గుంపుగా ఎగిరే గువ్వల వోలే.. అందరు ఒక్కటై నివసించాలి...

స్వార్థం మానుకొని, సమతే పెంచుకొని, స్వార్థం మానుకొని సమతే పెంచుకొని మంచిగ మానవుడె

మాధవుడై, మహిలోన నిలవాలి.....

భలే భలే అందాలూ సృష్టించావు ఇలా మురిపించావు......

www.telugulyrics.org